ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 24.11.2024 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వికసిత్ భారత్ కోసం యువత ఆలోచనలతో రోడ్ మ్యాప్ రూపొందించేందుకు జనవరిలో "యంగ్ లీడర్స్ డైలాగ్" ను నిర్వహించనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
2. డిజిటల్ ఉద్యమంలో వృద్ధులు కూడా భాగస్వాములు అయ్యేలా వారికి అవగాహన కల్పించాలని ప్రధానమంత్రి ఈ రోజు ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగంలో పిలుపునిచ్చారు.
3. పార్లమెంటు శీతాకాల సమావేశాలు సాఫీగా సాగేందుకు సహకరించాలని విపక్షాలకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.
4. గోవాలో జరుగుతున్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి యువత నుంచి విశేష స్పందన లభిస్తోంది.

.....................................................

**పార్లమెంటు**

రేపు ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ రోజు ఢిల్లీలో అఖిల పక్ష సమావేశం నిర్వహించింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉభయ సభల కార్యకలాపాలు సాఫీగా జరిగేందుకు అన్ని పార్టీలు. సహకరించాలని ప్రభుత్వం కోరింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20 వరకు కొనసాగుతాయి. అయితే, నవంబర్ 26న రాజ్యాంగ

దినోత్సవం సందర్భంగా పార్లమెంట్ సమావేశాలు ఉండవు. (NSD)

**మన్ కీ బాత్**

వికసిత భారత్ లక్ష్య సాధనకు యువత ఆలోచనలు ఎంతో అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ రోజు ఆకాశవాణి మన్ కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈసారి స్వామి వివేకానంద జయంతి యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 11-12 తేదీల్లో ఢిల్లీలోని భారత్ మండపంలో వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ పేరుతో యువజన ఆలోచనల మహాకుంభమేళా జరుగుతుందని ప్రధానమంత్రి తెలిపారు. దీనిద్వారా యువత ఆలోచనలను ముందుకు తీసుకు వెళ్లేందుకు ఒక రోడ్‌మ్యాప్‌ను రూపొందించే అవకాశం ఉంటుందని ప్రధాని తెలిపారు.

BYTE

ఈ రోజు NCC DAY గురించి ప్రస్తావిస్తూ, . దేశంలో ఎన్‌సిసిని బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి జరుగుతోందని, 2014లో దాదాపు 14 లక్షల మంది యువత ఎన్‌సీసీలో ఉంటే ఇప్పుడు 20 లక్షల మందికి పైగా ఉన్నారని ప్రధాని తెలిపారు. బాలికల సంఖ్య కూడా దాదాపు 40%కి పెరిగిందని సరిహద్దు వెంబడి నివసిస్తున్న మరింత మంది యువతను ఎన్‌సిసితో అనుసంధానం చేయాలనే ప్రచారం నిరంతరం కొనసాగుతోందనిచెప్పారు.

BYTE

కొన్ని నెలల క్రితం ప్రారంభమైన 'అమ్మ పేరుతో ఒక చెట్టు' ప్రచారం వంద కోట్ల మొక్కలు నాటడమనే ముఖ్యమైన మైలురాయిని దాటిందని ప్రధాని తెలిపారు. గయానాలో కూడా ఈ ప్రచారాన్ని చూశానని, గయానా అధ్యక్షులు డాక్టర్ ఇర్ఫాన్ ఆలీ కుటుంబ సభ్యులతో పాటు తమతో కలసి 'ఏక్ పేడ్ మా కే నామ్' ప్రచారంలో పాల్గొన్నారని ప్రధాని ఈ సందర్భంగా చెప్పారు.

BYTE

డిజిటల్ ఉద్యమంలో పెద్దలను కూడా భాగస్వాములను చేయడానికి యువత ముందుకు రావడం మంచి పరిణామం అని నరేంద్ర మోదీ అన్నారు. వృద్ధులు డిజిటల్ మోసాలకు గురికాకుండా చేయూతనివ్వడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.

BYTE

పిల్లల్లో పుస్తకాలు చదివే ఆసక్తిని పెంచేందుకు వినూత్నమైన గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్న హైదరాబాద్ లోని 'ఫుడ్ ఫర్ థాట్' ఫౌండేషన్ కృషిని ప్రధానమంత్రి అభినందించారు.

BYTE

పలు దేశాల్లో భారత సంతతి ప్రజలు భారతీయ వారసత్వాన్ని సజీవంగా ఉంచుతున్నారని, అమెరికాలోని గయానాలో స్థిరపడిన భారతీయులు రాజకీయాలు, వ్యాపారం, విద్య, సంస్కృతి లాంటి ప్రతి రంగంలో రాణిస్తున్నారని మోదీ చెప్పారు. స్లోవేకియాలో మొదటిసారిగా మన ఉపనిషత్తులు స్లోవాక్ భాషలోకి తర్జుమా అయ్యాయని, ఇది భారతీయ సంస్కృతి ప్రపంచంపై ఏర్పరచిన ప్రభావానికి నిదర్శనమని పేర్కొన్నారు.

BYTE

ప్రభుత్వ కార్యాలయాలలో దశాబ్దాల నాటి ఫైళ్లు, చెత్త తొలగించేందుకు చేపట్టిన ప్రత్యేక పరిశుభ్రత ప్రచారం అద్భుతమైన ఫలితాలను ఇస్తోందని, దీనివల్ల తమ పని ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచుకోవాలనే భావన ఉద్యోగులలో పెరుగుతోందని ప్రధాని అన్నారు.పరిశుభ్రత నిరంతరం కొనసాగే ప్రచారం అని, తమ చుట్టూ జరిగే పరిశుభ్రత ప్రయత్నాల గురించి తమకు రాయాలని ప్రధానమంత్రి ప్రజలను కోరారు.

**ఎం కె బి- రియాక్షన్**

ప్రధాన మంత్రి మన్ కీ బాత్ ప్రసంగం పై పలువురి స్పందన..

BYTES

**ఎం కె బి- ప్రకటన**

ప్రధాన మంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునప్రసారమవుతుంది.

**ఉపాధి హామీ**

ఇందిర మహిళా శక్తి-ఉపాధి భరోసా కింద రైతులకు ఉపయోగపడే పనుల నిమిత్తం నిజామాబాద్ జిల్లాకు 24.10 కోట్ల రూపాయల ఉపాధి హామీ నిధులు మంజూరు అయ్యినట్లు జిల్లాగ్రామీణాభివృద్ధి అధికారి సాయాగౌడ్ తెలిపారు.. ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 26 న గ్రామ పంచాయతీల్లో ఈ పనులు ప్రారంభిస్తారు. (PTC-MCL)

**సంగారెడ్డి – ధాన్యం**

సంగారెడ్డి జిల్లాలో ధాన్యం , పత్తి కొనుగోళ్లు.కొనుగోలు ముమ్మరంగా సాగుతున్నాయని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 201 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఒక లక్ష 10 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేశా రు. రైతుల ఖాతాలో సుమారు 160 కోట్ల రూపాయలు జమ చేశారు. జిల్లాలో 22 జిన్నింగ్ మిల్లులలో సీసీఐ ద్వారా ఇప్పటివరకు 1. 5 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేశారు.

(PTC-SR)

**సంగారెడ్డి- జైలు**

సంగారెడ్డి జిల్లా కేంద్రకారాగారాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి రమేష్ సందర్శించారు. జైల్లో ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలిపారు. (PTC-SR)

**నిజాంసాగర్**

నిజాంసాగర్ జలాశయంలోకి ఎగువ నుంచి వరద వచ్చి చేరడంతో యాసంగి పంటల సాగుకు నీటిని విడుదల చేస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా ఇరిగేషన్ శాఖ ఏఈఈ శివప్రసాద్ తెలిపారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులకు గాను ప్రస్తుతం 1404 అడుగులు ఉందని చెప్పారు. (PTC-MCL)

**ఫిలిం ఫెస్టివల్**

**"యువ దర్శకులు:** భవిష్యత్ ఇప్పుడే" అనే ఇతివృత్తంతో గోవాలో జరుగుతున్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి యువత నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ ఉత్సవంలో యువతకు ప్రాధాన్యతనిచ్చే పలు కార్యక్రమాలను రూపొందించడంతో పాటు, క్రియేటివ్ మైండ్స్ ఆఫ్ టుమారో , ఉత్తమ తొలి దర్శకుని వంటి అవార్డులను ప్రవేశపెట్టింది. క్రియేటివ్ మైండ్స్ ఆఫ్ టుమారో పేరుతో నిర్వహించిన పోటీ ఫలితాలను ఈ రోజు ప్రకటిస్తారు. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సిని ఉద్దండుడు రాజ్ కపూర్ చిత్రం ఆవారాను ఈ రోజు ప్రదర్శిస్తారు. మరోవైపు ఫిలింబజార్ ఈరోజు తో ముగుస్తుంది.

NSD